మాదక ద్రవ్యాలకు
దూరంగా ఉండాలి

భీమిలి సి.ఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో
డ్రగ్స్ పై విస్తృత అవగాహన



భీమునిపట్నం, జననేత న్యూస్: విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు భీమిలి సి.ఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువతలో డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు భీమిలి పరిధిలో 60 డ్రగ్ అవగాహన ఫ్లెక్సీలు, పోస్టర్లను పాఠశాలలు, కళాశాలలు, బీచ్ ప్రాంతం, లాడ్జీలు, రిసార్ట్స్, పబ్లిక్ పార్కులలో ఏర్పాటు చేశారు. "డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు" అనే నినాదంతో ఈ ప్రచారం చేపట్టారు. డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సి.ఐ. తెలిపారు.